నిజామాబాద్ | కామారెడ్డి

వార్త



# "గన్ని" గందరగోళ్

- ఏటా సంచుల కొరత
- తిరిగివ్వని మిల్లర్లు
- కొత్త కొనుగోల్లే దిక్కు
- లెక్కలోకిరాని సంచులెన్నో
- జోరుగా అక్రమాల ఆరోపణలు
- ప్రభుత్వ ఖజానాపై భారం
- యంత్రాంగం మొద్దునిద్ర

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాత వార్త**

రాజుల సొమ్ము రాళ్లపాలన్నట్టు...లేవి ధాన్యం తరలింపు...బియ్యం సేకరణలో భాగంగా ప్రభుత్వం మిల్లర్లకు అందిస్తున్న గోనె సంచుల వ్యవహారం లెక్కపత్రం లేకుండా పోతుంది. ఇచ్చిన సంచులకు, తిరిగి వచ్చిన సంచులకు పొంతనలేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ వ్యవహారంలో భారీ అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్ల ఇష్టారాజ్యం, అధికారుల వైఫల్యం, ప్రజాప్రతినిధుల పట్టనితనంతో గన్ని బ్యాగుల భాగోతం ఓ కుంభకోణంలా తయారయింది.

**ఉమ్మడి జిల్లాలో ఇలా:**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరి ధాన్యం సాగుకు ప్రసిద్ధి. అందుకే అన్నపూర్ణ ప్రాంతంగా ఖ్యాతికెక్కింది. ప్రతి వర్షాకాలం సీజన్లో సుమారు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయి. లేవి కింద ప్రభుత్వం దాదాపు 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తుంది. సేకరణ కోసం నిజామాబాద్, కామారెడ్డిలలో కలిపి సుమారు 850 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుంది. ఈ ధాన్యం సేకరణలో, బియ్యం స్వీకరణలో భాగంగా రైస్ మిల్లర్లకు ప్రభుత్వం గన్ని బ్యాగులు పంపిణీ చేస్తుంది. వీటిని మిల్లర్లు తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది.

**తప్పని తిప్పలు:**

ప్రతి వర్షాకాలం సీజన్లో సుమారు 3కోట్ల గన్ని సంచుల అవసరం ఉంటుంది. పాతవి 50లక్షల వరకు సేకరించారు. మరో 35లక్షల వరకు సర్దుబాటు చేశారు.దాదాపు 1కోటి వరకు కొత్త సంచులు వచ్చాయి. దీంతో సంచుల కొరత తప్పడం లేదు. మిల్లర్లకు ఇచ్చిన సంచులను తిరిగి ఇవ్వకపోవడంతోనే ఈ దుస్థితి తలెత్తుతోంది. పాత సంచుల సేకరణ అనుకున్న ప్రకారం జరిగితే, కొరత వచ్చేదే కాదు. కానీ అధికారులు ప్రతిసారీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తునారు. దీంతో మిల్లర్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు.

**ఆపకుంటే అంతే:**

ప్రతి ఏటా గన్ని సంచుల వ్యవహారం అవినీతి భాగోతంలా తయారైందనే వాదన ఉంది. ఇందులో భారీ అవినీతి జరుగుతుందని అంటున్నారు. మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై దోపిడీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఖజానాకు దండిగా గండి కొడుతున్నారనే గుసగుసలు వినపడటం షరా మామూలయింది. ఏటా రూ.కోట్లలో అవినీతి జరుగుతుందని అంటున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్ ఎక్కువవుతోంది. ఇకనైనా పట్టించుకోకపోతే అవినీతి మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**బాన్సువాడ రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త**

కోనాపూర్ గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలోని సెవెన్ హిల్స్ హాస్పిటల్ వారి సృజనంతో ఈ ఉచిత విద్య శిబిరం నిర్వహించినట్లు సర్పంచ్ అన్నారు .రోగులకు ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు .ఈ సందర్భంగా సర్పంచ్ సెవెన్ హిల్స్ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన

**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలం నాగపూర్ గ్రామపంచాయతీ లో రైతులకు ఉద్యానవన వ్యవసాయ ఉపాధి హామీ పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో ఆయిల్ పాం పంట సాగుపై అవగాహన సమావేశాన్ని నిర్వహించడం జరిగినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ పామ్ పంట సాగు కొరకు ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ సన్న కారు చిన్న రైతులకు 90 శాతం రాయితీ, ఇతర రైతులకు 80 శాతం రాయితీపై మొక్కలను మరియు డ్రిప్పును అందజేస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పండించే రైతులకు అంతర్ పంటల సాగు కింద రైతులకు ప్రత్యేకంగా రాయితీని ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వము ఆయిల్ ఫామ్ మొక్కలు నాటుకోవడానికి గుంతలు తీయడానికి నీరు పోసి కాపాడుకునే దానికి ఉపాధి హామీ ద్వారా మొక్కకు ఆర్థిక సహాయం చేస్తుందని ఏపీవో ఇందిర గారు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి రోహిత్ మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు వలన ఎకరానికి నికరంగా లక్ష రూపాయల ఆదాయాన్ని సంవత్సరానికి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు రైతులు



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. పీఎం కిసాన్ ఈ కేవైసీ ద్వారా నగదు పొందుతున్న రైతులు తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటూ లింబన్న ,%వీూా% వెంకటేశ్వర్లు ,ఉప సర్పంచ్ మహిపాల్,గ్రామ రైతుబంధు కోఆర్డినేటర్ రాజిరెడ్డి, లింబాద్రి , కృష్ణవేణి,%ఎ=ూా% గంగాధర్, మల్లు , రైతులు పాల్గొన్నారు.

## కుల సంఘాలకు నిధులు మంజూరు

**నందిపేట, ప్రభాతవార్త :**

కేసీఆర్ ప్రభుత్వం సకలజన బంధువు అని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, టీఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. అన్ని సామాజిక వర్గాలను అక్కున చేర్చుకొని ఆ వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు ఈ సందర్భంగా కొత్తగా వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. షాపూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు నందిపేట్ కు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు, సిద్దాపూర్ గ్రామ మాదిగ, మాల సామాజిక వర్గాల ప్రతినిధులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, జీవన్ రెడ్డిని కలిసి తమ సంఘాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ సంఘాలన్నింటికీ ఒక్కొక్క సంఘానికి రూ.5లక్షల చొప్పున వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ అభివృద్ధి, సంక్షేమానికి ఆనవాలుగా అభి వర్ణించారు. ప్రతీ పల్లెలో అభివృద్ధి కుసుమాలు వికసిస్తున్నాయని, ప్రతీ ఇంట్లో సంక్షేమ ఫలాలు విరాజిల్లుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల కంట్లో సంతోషం కనిపిస్తున్నదని ఆయన అన్నారు. అడ్డదారిలోనైనా అధికారంలోకి వచ్చి ఉచిత పథకాలు వద్దనే పేరుతో రైతుబంధు, పెన్షన్లు, కల్యాణ లక్ష్మీ,



షాదీముబారక్, కేసీఆర్ కిట్, మిషన్ భగీరథ మంచినీళ్లు, రైతు బీమా,24గంటల ఉచిత విద్యుత్, బతుకమ్మ చీరెల పంపిణీ వంటి కార్యక్రమాలను రద్దు చేయాలనే కుట్ర చేస్తున్న బీజేపీని తరిమి కొట్టడానికి తెలంగాణ ప్రజలు ఇప్పటినుంచే సంసిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, షాపూర్ మాజీ ఉపసర్పంచ్ గణేష్,హన్మండ్లు,ప్రశాంత్, రవి,శంకర్, పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు

**బాల్కొండ, ప్రభాతవార్త**

బోదెపల్లి సాయిబాబా ఆలయంలో 3 రోజుల నుండి దత్తజయంతి వేడుకలు భక్తి శ్రద్దలచే అంగరంగ వైభవం గా అలయకమిటీ చైర్మన్ ధర్మకర్త రాజశేఖర్ రెడ్డి నేతృత్వం నిర్వహిస్తున్నారు. సాయి బాబా ప్రతిమను పల్లకి లో తీసుకువెళ్లి అర్చన హారతి అభిషేకాలు ధూపదీప క్షిరన్నానైవేద్యలుసు స్వీకరించడం జరిగింది దూరప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు మహిళలు ప్రజప్రతినిధులు.విచేసి. సాయి బాబా దర్శనాన్ని చేసుకొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కు బడులు చెలించుకొన్నారు తరువాత అన్నదాన సత్రం అన్న దానం ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఆలయ కమిటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ రవి.పంచాయతీ పాలకవర్గం సభ్యులు ఎంపీ టీసీ.శ్రీకాంత్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు.భక్తులు పాల్గొన్నారు.



## జుక్కల్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**జుక్కల్ ప్రభాతవార్త డిసెంబర్ 8**

జుక్కల్ మండల కేంద్రంలో అఖిలపక్ష నాయకులతో కలిసి జేఏసి ఏర్పడి అన్నిపర్టిల సమిక్షతో బాన్స్వాడ జిల్లా గా జుక్కల్ డివిజన్ గా చెయ్యాలని కోరారు గతం లో 40 రోజుల నిరాహార దీక్షలు కూడా చెయ్యడం జరగింది మరి ఈరోజు జుక్కల్ తాసిల్దార్ గారికి జుక్కల్ నూ రెవెన్యూ డివిజన్ గా మరియు బాన్స్వాడ నూ జిల్లా కేంద్రంగా ఏర్పాటు గురించి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో %ూవీజ% చైర్మన్ శ్రీ సాయగౌడ్ గారు, కాంగ్రెస్ పార్టీ జుక్కల్ మండల అధ్యక్షులు శ్రీ దాదారావు పటేల్ గారు , ఎక్స్ టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ మరియు వైస్ ఎంపీపీ నీలు పటేల్ గారు, పిఎసిఎస్ చైర్మన్ జుక్కల్ శ్రీ ఆనంద్ గారు, వైస్ ప్రెసిడెంట్ జుక్కల్ ఉమాకాంత్ గారు, జుక్కల్ టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మాధవరావు దేశాయ్ గారు, జుక్కల్, గుండుర్ సర్పంచ్ బి రాములు సేట్ గారు, ఎక్స్ ఎంపీపీ బస్వంతరావు శేట్కర్ గారు, ఎక్స్ జెడ్పిటిసి జుక్కల్ పందరి గారు ఎక్స్ పి ఎ సి ఎస్ ప్రెసిడెంట్ జుక్కల్ రాజు పటేల్ గారు, జుక్కల్ విలేజ్ టిఆర్ఎస్ ప్రెసి



డెంట్ , ఏ రమేష్ , బిజెపి లీడర్ అవినాష్ గారు, ఎక్స్ సర్పంచ్ జుక్కల్ బొల్లి గంగాధర్ గారు, నల్లలుగా బాబు పటేల్ గారు, డి గంగాధర్ రెడ్డి గారు, మరియు సుమారు 250 మంది ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ చిట్టెడి భగవంతు రెడ్డి అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో 100% కొనుగోలు పూర్తయినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు తీర్మానం చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పట్లూరి హనుమంత్ రెడ్డి, సర్పంచ్ తునికి వేణు, డైరెక్టర్లు పురం రాజమౌళి, వంగ లలిత, బాలగోని రాజ గౌడ్, కందునూరి శ్రీనివాస్,డాక్టర్ సత్యనారాయణ, ఆది రాజయ్య, దుద్దెళ్ళ విశ్వప్రసాద్, కోనేరు కిష్టయ్య, సర్దార్ ఖాన్,ముదాం గంగయ్య, బాపురెడ్డి, ఆది రాజయ్య, సీఈఓ తామస్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

గుజరాత్‌లో జరిగిన ఎన్నికల్లో బిజెపి భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా గురువారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు నిపించుకున్నారు..ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రెడ్డిగారి రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు దాసరి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్, సీనియర్ నాయకులు తక్కల్ల రాజిరెడ్ది, మండల కోషాధికారి జైపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గేరి గంటి నర్సింలు,గణేష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, మల్లారెడ్ది,విలాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అనిల్ రెడ్డి,రంజిత్, పిల్లి వినయ్, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు శంకుస్థాపన



**బోధన్, డిసెంబర్08 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణం శక్కర్ నగర్ 23వ వార్డులోని ఎన్ఎస్ఎఫ్ మైదానం పక్కన ఉన్న స్థలంలో 7 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించతల పెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు గురువారం బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే షకీల్ అమెర్ పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్, ఫ్లోర్ లీడర్ రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కమర్ అహ్మద్, డిఈ శివానంద్, కౌన్సిలర్లు మీర్ నజీర్ అలీ, దూప్ సింగ్, గంగారాం, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాలూర మండల కేంద్ర ప్రారంభోత్సవం

**బోధన్,డిసెంబర్07 ప్రభాతవార్త :**

బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ప్రకటించిన సాలూర మండల కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే షకీల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, తెరాస జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు లు విచ్చేస్తున్నారని షకీల్ అమెర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ



**నస్రుల్లాబాద్ నవంబర్ 8 (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో గురువారం రోజున ఎంపీపీ విఠల్ అకస్మితిగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా. అక్కడ మధ్యాహ్న భోజనం నాణ్యత . మెను ప్రకారం విద్యార్థులకు, భోజనం, పెడుతున్నారా అని, స్థానిక ప్రిన్సిపల్ ను, అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశాల తరగతి గదులు వంటగది పాఠశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పాఠశాల , ప్రిన్సిపాల్ నీలిమ దేవితో ఎంపీపీ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నాయ అని విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ ,ప్రతాప్ సింగ్ సాయిలు యాదవ్ నర్సింలు గౌడ్ మైసా గౌడ్ టేకుల సాయిలు స్థానిక ఉపాధ్యాయులు బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు

**బాన్సువాడ డిసెంబర్ 8 ప్రభావార్త**

గుజరాత్లో బిజెపి గెలుపుతో గురువారం బాన్సువాడలో బిజెపి శ్రేణులు సంబరాలను నిర్వహించుకున్నారు. భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకోవడం జరిగింది .గుజరాత్ లో వరుసగా ఏడోసారి బిజెపి అధికారంతో బిజెపిపై నమ్మకంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గుజరాత్ ప్రజలు బిజెపికి భారీ మెజార్టీతో ఏడోసారి అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందని గుజరాత్ ప్రజలకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని బిజెపి నాయకులు అన్నారు .తెలంగాణలో కూడా 2023లో బిజెపి అధికారంలో వస్తుందని ప్రజలు బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిమల లక్ష్మీనారాయణ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ దాకయ్య బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలో పెద్ద మల్లారెడ్డి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద దేవయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొంది క్షేమంగా ఇంటికి రావడంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంద దేవయ్యను గురువారం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్ వెంట గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజలింగం, ఎంపీటీసీలు కోడూరి సాయ గౌడ్, మంజుల రాములు, గ్రామ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అన్నదానం



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 08 :**

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దం ప్రభాకర్ మాట్లాడుతూ... శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణం, యజ్ఞం,హెూమములు నిర్వహించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క ఆలయం అతి పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందినది. ప్రతి సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.



## యువకుడి మృతిపై అనుమానాలు

**నందిపేట్, ప్రభాతవార్త**



కొన్ని ఏళ్లుగా కుటుంబానికి దూరంగా ఉండి కష్టపడి డబ్బు సంపాదన చేసుకొని ఇంటికి వచ్చిన కొన్ని రోజుల వ్యవధిలో చనిపోవడం ఆ కుటుంబనికి త్రివ విషాదాన్ని మిగిల్చింది. ఉమ్మెడా గ్రామానికి ఏరగట్ల శ్రీకాంత్25గల్ఫ్ కి వెళ్లి 6ఏళ్ళు కష్టపడి ఇంటికి వచ్చిన శ్రీకాంత్ నవంబర్30నుంచి కనబడటం లేదు అని కుటుంబ సభ్యులు సామాజిక మాధ్యమాల ధ్వారా ప్రచారం చేయగా ఎంత వెతికిన ప్రయోజనం లేకుండాపోయింది డిసెంబర్ 3న ఉమ్మెడా గోదావరి నదిలో శవం గా తెలినాడు.శ్రీకాంత్ కి ఎటువంటి ఆర్థిక కుటుంబపరమైన సమస్యలు లేవు అని అందరితో కలుపుగోలుగా ఉండేవాడు అని గోదావరి నదికి ఎందుకు వెళ్ళవలసి వచ్చింది. తెలియాల్సి ఉంది అని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. శ్రీకాంత్ మృతదేహానికి పోస్టుమార్టం చేయగా ఎలాంటి గాయాలు కనిపించలేదు అని పోలీస్ వారు తెలిపారు. చివరిగా ఎవరితో మాట్లాడాడు ఎం జరిగింది అని తెలియాల్సి ఉంది.

## ఘనంగా అయ్యప్ప భక్తుల ఆరట్టు



**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో గురువారం అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఆరట్టు నిర్వహించారు. ముందుగా బ్రమ్మచారి,నిత్యపూజితుడు మణికంఠుని మూల విరాట్ ను ప్రధాన వీధుల గుండా ఊరేగించి,స్వామి మాల దారులు భక్తి పారవశ్యంతో నృత్యం చేస్తూ,ప్రజలను సన్మార్గంలో నడిపించాలని స్వామి వారిని కోరుకున్నారు.అశేష భక్తులు స్వామి వారి మూల విరాట్ ను దర్శించుకొని తరించిపోయారు.

## నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



**బిచ్కుంద ప్రభాతవార్త డిసెంబర్ 8**

కామారెడ్డి జిల్లా, బిచ్కుంద మండల కేంద్రంలోని ,ఒక ,కోటి ,37 లక్షల ,62000 వేల రూపాయలనిధులతో ,నూతన తరగతి గదులను, నిర్మాణానికి ,భూమి పూజ, చేసిన జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ సిందే, ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే హనుమంత్ సిందే తో పాటు ,బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున్ పటేల్ ,జడ్పిటిసి భారతి రాజు ,బిచ్కుంద మండల తెరాస అధ్యక్షుడు వెంకట్రావు దేశాయ్ ,మండల ప్రధాన పార్టీ కార్యదర్శి రాంచందర్, ఉప సర్పంచ్ నాగరాజ్ ,హాజీ లక్ష్మణ్ ,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బసవరాజ్ పటేల్ ,మైనార్టీ కార్యకర్త పాషా సెట్ ,ఎంఈఓ రాములు ,వేద్ భూషణ్ ,తెరాస కార్యకర్తలు ,భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అనుమతిలేని పాఠశాలను మూసివేయాలి



**కామారెడ్డి 08డిసెంబర్ ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా లోని వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల మూసివేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు గారికి భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జివిఎం విట్టల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తూ కనీస మౌలిక వసతులు లేకుండా నడుపుతున్నారు. పాఠశాలలు షిఫ్టింగ్ చేసే సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు అనుమతి తీసుకోకుండా ఇష్టానుసారంగా అపార్ట్మెంట్ లలో ఫైర్ సేఫ్టీ ఆటస్థలం ఎలాంటి అనుమతులు లేకుండా షిఫ్ట్ చేస్తున్నారని అన్నారు.అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకొని యజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు షిఫ్టింగ్ పేరుతో ఫీజులను పెంచి యజమాన్యాలు ధనార్జె దేయంగా విద్య సంస్థలు విద్యను వ్యాపారం చేస్తున్నారూ.విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోతే భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, భారతీయ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బుల్లెట్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రినేత్ర మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద పిల్లలకు చేయూత

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మండలం ఇస్సపల్లి చుట్టుపక్కల ఉన్న ఇటుక బట్టిలో పనిచేసే తల్లిదండ్రుల వాళ్ల పిల్లలకు త్రినేత్ర మాత ఫౌండేషన్ ద్వారా నిత్యం అన్నదానం మరియు పిల్లలకి చదువు కోసం వాలంటర్ ని పెట్టి చదువు చెప్పించడం అలాగే స్కూల్ డ్రెస్సులు ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం సుమారు రెండు నెలల నుంచి కొనసాగుతుంది ఇంకా మీలో ఎవరైనా ఈ పేద పిల్లలకు సహాయం చేయాలనుకుంటే మన త్రినేత్ర మాత ఫౌండేషన్ ను ద్వారా ఇవ్వాలని కోరుతున్నాము. అలాగే ఈరోజు శిరసు వెంకటేష్ మానస లా పెళ్లి రోజు సందర్భంగా పిల్లలకు పండ్ల పంపిణీ మరియు డ్రెస్సులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రినేత్ర మాత ఫౌండేషన్ సభ్యులు దేవాంగ గుండెం తేజ,రాజు, ప్రేమ్, అనురాగ్, విశాల్, ప్రభాస్,టోనీ తదితరులు పాల్గొన్నారు.



## జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

**సిరికొండ, ప్రభాతవార్త 08**



అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల డిసెంబర్ 14 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సమావేశాలను రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పి. రామకృష్ణ, పిలుపునిచ్చాడు. సిరి కొండ మండల కేంద్రంలో గల ప్రజా పందా పార్టీ కార్యాలయం వద్ద గురువారం ఏఐకెఎమ్ఎస్ జనరల్ కౌన్సిల్ గోడ ప్రతులను మరియు కరపత్రాల ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతు. దేశంలో స్వాతంత్ర అనంతరం పాలకులు చేపట్టిన విధానాలు మరియు 75 సంవత్సరాలుగా దేశములో జరిగిన జరుగుతున్న ఆర్థిక సామాజిక రాజకీయ పరిణామాలు పరిస్థితులపై. సమగ్రంగా చర్చించి అందుకు తగిన ప్రణాళిక నిర్మాణం రూపొందించి కర్తవ్యాలను ఈ సమావేశాల్లో చేపడుతామని అన్నాడు. అట్లాగే గత నాలుగు సంవత్సరాలుగా సంఘం చేపట్టిన రైతు కూలీ ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో అనేక మార్పుల వల్ల రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నందున. ఈ జనరల్ కౌన్సిల్ సమావేశం చాలా ప్రాధాన్యత సంతరించుకున్నదని అయన గుర్తు చేశారు. గత 44 సంవత్సరాల రైతు కూలీ సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు.రైతు కూలీ విజయాలను చేపట్టిన అంశాలను మరోసారి స్ఫూర్తిదాయకంగా తీసుకొని సంఘం ముందుకు వెళు తుందని అయన ఆశాభావం వ్యక్తం చేశాడు. రాష్ట్రంలో అనేక రైతు కూలీ ఉద్యమాలు చేపట్టి ప్రజల తరపున పోరాడి విజయాలు సాధించిన సంఘం ఏఐకేఎంఎస్ ఒక్కటే అని గుర్తు చేశాడు . భూమి కోసం కూలి రేట్ల కోసం పంటల గిట్టుబాటు ధర కోసం, రుణాల మాఫీ మార్కెట్ సమస్యల పై పోరాడిన చరిత్ర ఈ సంఘానికి ఉందని అయన వాఖ్యణించాడు. అంతేగాక సాగునీటి సౌకర్యం పోలవరం ప్రాజెక్టు ఇతర నిర్వాసితుల సమస్యలపై ఇళ్ల స్థలాల కోసం పలు గ్రామీణ సమస్యలపై ఆదివాసీల సమస్యల పై ముఖ్యంగా పోడు భూముల సాగు చేసుకునే జీవించే హక్కు కోసం అటవి అధికారుల దాడులు దౌర్జన్యాలు ఆపాలని అనేక పోరాటాలు చేసి అక్రమ కేసులు బనాయించిన అలుపెరుగకుండా వీరోచత ఉద్యమం చేసిన చరిత్ర ఈ సంఘానికి ఉందని అన్నారు. గత సంవత్సరం ఢిల్లీలో జరిగిన లక్షలాదిమంది రైతులు మూడు రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రాత్మక రైతు ఉద్యమంలో ఏఐకేఎంఎస్ ముందు బాగాన ఉండి పోరాడిన విషయాన్ని అయన గుర్తు చేశాడు. ఇంతటి చరిత్ర కలిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం నిర్వహించనున్న జనరల్ కౌన్సిల్ సమావేశానికి ప్రజానికం, రైతులు, వ్యవసాయ కార్మికులు హాజరుకావాలని అయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు అనీష్, బి కిషోర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించేతత్వం పెంపొందించుకోవాలి

**బోధన్, డిసెంబర్08 ప్రభాతవార్త :**



మానవ హక్కుల ఉల్లంఘన పై ప్రశ్నించి, పోరాడే తత్వం ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిజామాబాద్ జిల్లా మానవ హక్కుల వేదిక, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు అధ్యక్షతన, ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కుల వేదిక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు హాజరై మాట్లాడారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా, ఐక్యరాజ్యసమితి సార్వజనీన మానవ హక్కుల ప్రకటనకు నాంది పలికిందన్నారు. డిసెంబర్ 10, 1948 న ఐక్యరాజ్యసమితి సార్వజనీన మానవ హక్కుల ప్రకటన చేసిందని తెలిపారు. మానవ హక్కుల ప్రకటనతో ఆధీకరణలు పూర్తి స్వేచ్ఛను, సమానత్వాన్ని, సౌభ్రాతుత్వం ప్రతిబింబించిందన్నారు. ఈ ప్రకటన తోనే ప్రపంచ దేశాలన్ని వారి రాజ్యాంగాల్లో పొందుపర్చుకున్నాయని తెలిపారు. పాలకులు చట్టాలను మారుస్తూ, ప్రజలను గందరగోళ పరుస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి పిట్ల సరిత, సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్, కళాశాల ప్రదనోద్యాపకుడు రంగరత్నం, న్యాయవాదులు హనుమంతరావు, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని దుప్యా తండా గ్రామంలో జగదాంబ మాత మరియు సేవాలాల్ మహారాజ్ నూతన ఆలయాల నిర్మాణానికి గురువారం నిర్వహించిన భూమి పూజలో సిరికొండ జడ్పీటీసీ మాన్సింగ్ నాయక్, ఐఆర్ఎస్ గోవింద్, మండల తెరాస మైనారిటీ అధ్యక్షుడు గౌస్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్బంగా జడ్పీటీసీ మాట్లాడుతు ప్రజలు అన్ని సమస్యలు తొలగి సుఖ శాంతులతో జీవనం సాగించాలని భగవంతున్ని వేడుకున్నట్లు అయన చెప్పాడు. జగదాంబా దేవి ఆలయ నిర్మాణనికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఆర్టీసీ చేర్మెన్ నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే గోవర్ధన్ కు అయన కృతజ్ఞతలు తెలిపాడు. గోవర్ధన్ జడ్పిటిసి జగన్ మన మండలానికి చెందిన వారు కావడం మన అదృష్టమని ఎటువంటి అభివృద్ధి పనుల కైన నిధులు కావాలన్నా వాళ్ళ ఆశీర్వదం ఎప్పుడు ఉంటదని అన్నాడు. ఈ కార్యక్రమంలో



ఆల్ ఇండియా బంజార సేవ సంఘం సిరికొండ మండల యూత్ ప్రెసిడెంట్ మాలోత్ మహేందర్ నాయక్,ఏమాజీ నాయక్ ,ఆలయ పూజారులు ఆలయ కమిటీ చేర్మెన్ మరియు దేవేందర్, గోవర్ధన్,భిక్కన్, దేవిదాస్,రాజు,ఉపేందర్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ నిమిత్తమై చిన్నారికి రక్తదానం

**కామారెడ్డి ప్రభాతవార్త , డిసెంబర్ 8,**




సిద్దిపేట్ జిల్లా కేంద్రంలో గల జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చిన్నారి సాన్విక కు(07) ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం అని వారి బంధువులు తెలియజేయడంతో వెంటనే స్పందించి కామారెడ్డి రక్తదాతల సమూహ నిర్వాకుడు,ఐవిఎఫ్ తెలంగాణ రక్త దాతల సమూహ,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 69 వ సారి సకాలంలో రక్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రక్తదాత డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం పట్ల సమాజంలో ఉన్న అపోహలను విడనాడాలని, రక్తదానం చేయడం వల్ల రక్తదాతలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఇతరుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని,ఆరోగ్యవంతమైన వ్యక్తులు ప్రతి సంవత్సరానికి 4 సార్లు రక్తదానం,ప్రతి 15 రోజులకు ఒకసారి ప్లేట్ లేట్ల ను అందజేయవచ్చును అన్నారు. ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర పర్యాటక టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను పేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సాయం అందజేయడం, పేదింటి ఆడపడుచుల వివాహాల కోసం పుస్తె మట్టలను అందజేయడం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. ఐవీఎఫ్ ఆధ్వర్యంలో సకాలంలో రక్తాన్ని అందజేస్తామని అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సహకారంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఎల్లవేళలా రక్తాన్ని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, సిద్దిపేట ప్రభుత్వ వైద్యశాల బ్లడ్ బ్యాంక్ బ్లడ్ సిబ్బంది సతీష్,రమేష్,వెంకటేష్ లు తదితరులు ఉన్నారు.

## మెడికవర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

- సర్జరీ చేయకుండా కాలేయానికి వైద్యం
- ట్రాన్స్ ఆర్టిరియల్ ఎంబోలైసేషన్ పద్దతిలో చికిత్స
- జిల్లాలోనే తొలిసారి అధునాతన వైద్యం

**నిజామాబాద్ సిటీ– ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాలేయం దెబ్బతిని, గాలి బుడగల ఉబ్బిన రక్తనాళంతో మెడికవర్ ఆసుపత్రిలో చేరిన రోడ్డు ప్రమాద బాధితుడికి అత్యవసర చికిత్సతో వైద్యులు ప్రాణాలు రక్షించారు. సర్జరీ చేయకుండానే, ఎలాంటి కోత, కుట్లు వేయకుండానే ట్రాన్స్ ఆర్టిరియల్ ఎంబోలైసేషన్ పద్ధతి ద్వారా కాలయానికి చికిత్స చేసి రోగిని రక్షించారు. వివరాల్లోకి వెళ్తే. డిచ్ పల్లి మండలంలోని దూస్ గాం గ్రామానికి చెందిన 11ఏళ్ల బాలుడు శామ్ పాల్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై, ద్విచక్ర వాహనం బాలుడి శరీరంపై నుంచి వెళ్లడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్య నిపుణులను సంప్రదించారు. సిటీ స్కానింగ్ అనంతరం లివర్ కు తీవ్ర గాయం అయిందని, ఫలితంగా లివర్ కు రక్తం సరఫరా చేసే రక్త నాళం బెలూన్ ఆకారంలో ఉబ్బిపోయిందని వైద్యులు గుర్తించారు.
అనంతరం వైద్యులు డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి శస్త్ర చికిత్స లేకుండా, అందుబాటులో ఉన్న అధునాతన వైద్య పరిజ్ఞానంతో వైద్యం అందించాలని నిర్ణయించారు. ఎటువంటి సర్జరీ(కోత )లేకుండా, క్యాత ల్యాబ్ లో ఓ చిన్న సూది ద్వారా, ట్రాన్స్ ఆర్టిరియల్ ఎంబోలైసెషన్ అనే ప్రొసీజర్ చేసి, రక్త నాళం ద్వారా నీడిల్ తో సన్నని వైరును పంపి రక్త స్రావం జరగకుండా లివర్ కు చికిత్స అందించి, బాలుడిని ప్రాణాపాయం నుంచి కాపాడారు. జిల్లాలోనే మొట్టమొదటి సారీగా ఇలా ఎటువంటి కోత కుట్లు, లేకుండా అత్యాధునిక టెక్నాలజీ తో, తక్కువ ఖర్చుతో, హైదరాబాద్ వెళ్లకుండా, తక్కువ సమయంలో బాలుడికి చికిత్స చేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని వైద్యులు చెప్పారు. అత్యవసర చికిత్స అందించి, బాలుడి ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులకు రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో డాక్టర్ వను, డాక్టర్ సందీప్ రావు, డాక్టర్ రవికిరణ్, ఆస్పత్రి మేనేజ్మెంట్ సిబ్బంది శ్రీనివాస్ శర్మ, స్వామి, లహరి పాల్గొన్నారు.

## కుర్నాపల్లి రైతులకు అవగాహన సదస్సు

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ఎడపల్లి మండలం లోని కుర్నాపల్లిలో పామాయిల్ చెట్ల పెంపకంపై రైతులకు గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ అవగాహన కల్పించడం జరిగింది. ఆయిల్ పాపం యొక్క ప్రాముఖ్యత దిగుబడి రాబడి , అంతర్ పంటలు అట్లాగే సర్గు చెట్టు యొక్క లాభాలు గురించి రైతులకు వివరించడం జరిగింది. సూక్ష్మ బిందు సేద్యం , వాటికి వచ్చే సబ్సిడీ పై రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామ్ రెడ్డి, రవిందర్ గౌడ్,బాలయ్య, సుమన్, ఎంపీఓ చంద్రబోస్ ,ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

## చిరుత పులి దాడిలో మేక మృతి



**నస్రుల్లాబాద్ నవంబర్ 8( ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలోని చిరుత పులి దాడితో మేక మృతి గ్రామానికి చెందిన అల్లం చిన్న బందయ్య అనే వ్యక్తి ప్రతిరోజు మేకలు మేపటానికి అడవి లోనికి వెళ్లేవాడు మేకల మందలపై చిరుత పులి దాడి వేయడంతో ఒక మేక మృతి చెందినట్టు మరొక్క మేకను చిరుత పులి తీసుకెళున్నట్టుగా గమనించి బంధయ్య అనే వ్యక్తి భయంతో పారిపోయానని ఆయన తెలిపారు ప్రజలు మాట్లాడుతూ అటవీ శాఖ చిరుత పులి కోసం బోను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

## బోరు మోటారు ప్రొసీడింగ్ అందజేత



**సిరికొండ, ప్రభాతవార్త**

మండలంలోని న్యావనంది గ్రామపంచాయతీకి జిల్లా పరిషత్ నిధులనుండి బోరు,మోటారు మంజూరు కాపీని స్థానిక జడ్పిటిసి మాలావత్ మాన్సింగ్ నాయక్ గురువారం రోజున న్యావనంది గ్రామ సర్పంచ్ కనక శ్రీనివాస్‌కి అందజేశారు. అనంతరం ఆయన మాటాడుతూ.... జిల్లా పరిషత్ నిధులనుండి బోరు మోటార్ కి లక్ష రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, త్వరితగతిన బోరు మోటారు పనులు ప్రారంభించాలని సర్పంచికి విజ్ఞప్తి చేశారు.

## మహిళా సంఘాల సమావేశం



**బాన్సువాడ డిసెంబర్ 8 ప్రభాతవార్త**

బోర్లంలో మహిళా సంఘాల సమావేశం గురువారం నిర్వహించారు. బోర్లం గ్రామంలోని నాబార్డు రుణగ్రహితలమైన ఏపిడి మురళి ,గ్రామ సర్పంచ్ సరళ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి శ్రావణి దేవేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, ఏఎంసీ బాన్సువాడ చైర్మన్ నర్సింలు, గ్రామ సంఘాల అధ్యక్షురాలు, సంఘాల సభ్యులు, ఏపిఎం పద్మ , సిసి షాదుల్లా సమక్షంలో సమా వేశం ఏర్పాటు చేసుకొని నాబార్డ్ నుండి తీసుకున్న రుణాలలో చెల్లించగా మిగిలిన 12 మంది సభ్యులను నాబార్డు వారికి ఓటిఎస్ కింద మాఫీ చేయాలని విన్న విస్తున్నాము. ఓటిఎస్ మాఫీ చేయగా మిగిలిన బాకీ అంత అందరం ఒకేసారి చెల్లిస్తామని మా తెలియజేస్తున్నాం.

## బీజేపీ నాయకుల సంబరాలు

**బోధన్, డిసెంబర్08 ప్రభాతవార్త :**

గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో 7వ సారి భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా గురువారం భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మాజీ కౌన్సిలర్లు రామరాజు, ధర్మపురి, రవి, రెంజల్ మండల నాయకులు సంతోష్, యోగేష్, బీసీ మోర్చా అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శులు హరి, వాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాత కలెక్టరేట్ కార్యాలయం కూల్చివేతను నిలిపివేయాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
గురువారం రోజు సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ కార్యాలయం నుంచి మొదలుకొని ప్రభుత్వ కార్యాలయాల కూల్చివేతను నిలిపివేయాలి... ప్రైవేటు వ్యాపార వర్గాలకు కానీ, రియలేఎస్టేట్ వ్యాపారులకు గాని ఒప్పజెప్పే కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుదాం.. ప్రజాపంథా పిలుపు. సి పీఐఎంఎల్ ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యాలయం కుమార్ నారాయణ భవన్ లో పాత్రికేయ మిత్రుల సమావేశం జరిగింది..... జిల్లా నాయకులు వి. ప్రభాకర్.. బి దేవరాములు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ప్రజల అవసరాలను తీర్చిన పాత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని పాలకవర్గాల రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు అనుగుణంగా నూతన కలెక్టర్ కార్యాలయం నిర్మాణం జరిగిందే తప్ప వాస్తవానికి ప్రజల అవసరం నిమిత్తం లేకుండా జరిగిందని మేము భావిస్తా ఉన్నాం. మరో కోణం పరిశీలిస్తే పాత కార్యాలయాలు జిల్లా కలెక్టర్, ఎంపీడీవో,, డ్వాక్రా బజార్, ఇరిగేషన్,, ప్రెస్ క్లబ్బు భవనాలను అతి రహస్యంగా కూల్చడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నాం.. పాత జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మందిరం ఉంది. భక్తులుమందిరాన్ని సందర్శించుకోవడానికి కూడా వీలు లేకుండా పోలీసులు అడ్డగిస్తున్నారు.. ఈ స్థలాలను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే వాడాలని ప్రజాతంత్ర పార్టీ డిమాండ్ చేస్తుంది.. అనేక మంది మేధావులు ఈ స్థలాలను ప్రభుత్వం రహస్యంగా తమ అనుకూలమైన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లేదా కార్పొరేట్ వ్యాపారులకు అప్పజెప్పడానికి కుట్రలు జరుగుతున్నాయని




బయట ప్రపంచంలో చర్చ జరుగుతుంది.. వాస్తవం లేకపోతే ఏ స్థలము దేనిపర్పస్ వాడతారో నిర్దిష్టంగా ప్రజలకు ప్రకటించి కూల్చి వేయవచ్చు.. ప్రభుత్వ అధికారులు చెబుతున్నట్లుగా ప్రమాదాలు జరుగుతాయి కాబట్టి ప్రజలను అక్కడ పోనివ్వడం లేదని.. అందుకే అర్ధరాత్రి కూల్చి వేస్తున్నామని చెప్పే ప్రకటనలో వాస్తవం లేదని మేము ప్రకటిస్తున్నాం.. యశోద లాంటి ఆసుపత్రులు.. రిలయన్స్ కంపెనీ,, మల్టీ ప్లెక్సీ థియేటర్లను,, కాంప్లెక్స్ లకు 7 8 అంతస్తులు నిర్మాణానికి అమ్మకం జరిపితే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని,, 99 సంవత్సరలులీజుకి ఇచ్చి చేతులు దులుపుకుందామని కుట్ర జరుగుతుందని అన్నారు.. ఉదాహరణగా ఆర్మూర్ ఆర్టీసీ స్థలాన్ని 99 సంవత్సరాలు లీజుకి ఇచ్చి మీ అమ్మ లేదని చెప్పేసి బుకాయించడం తీరు అర్థం అవుతుంది అని అన్నారు.. రాష్ట్రంలో అన్ని నగరాలలో,, గ్రామపంచాయతీలలో సొంత ఇల్లు లేని వారు,, సొంత స్థలాలు లేని వారు లక్షల కుటుంబాలు ఉన్నాయి,, గత ప్రభుత్వ కాలంలో అల్లుడు ఇంటికి వస్తే ఎక్కడ పడుకునేవాడనే ఎద్దేవా చేసిన కేసీఆర్.. పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించి పేదలకు ఇవ్వాల్సింది పోయి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించడం ప్లాట్లను వేలవేయడం వీరి స్వభావానికి అర్థం పడుతుందని అన్నారు. ప్రభుత్వమే వ్యాపారం సాగిస్తే నిబంధనలు ఎక్కడ అమలు జరుగుతాయని ప్రశ్నించారు.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు కూల్చివేయాలంటే ఆర్ అండ్ బి ఇంజనీర్లు ఎస్టిమేషన్ వేసి టెండర్లకు ఆహ్వానించాలి. ఆ ప్రక్రియ పూర్తికాకుండానే అదిరాస్యంగా భవనాలు కూర్చొని తప్పనిసరిగా ప్రజలకు అపోహలు కలుగుతాయని వాటినీ దూరం చేయాల్సిన ప్రభుత్వ అధికారులపై, ప్రజా ప్రతినిధులపై ఉందని చేస్తున్నాం. గత అనుభవాలను పరిశీలిస్తే పాత ప్రజాప్రతినిధులు జిల్లా నడిబొడ్డున గల కలిలవాడి మైదానాన్ని వ్యాపార వర్గాలకు అప్పజెప్పే కుట్ర జరిపితే ఐక్య ఉద్యమం చేసి రక్షించబడింది.. మెడికల్ కాలేజ్ భవనాల నిర్మాణానికి ఉపయోగపడింది.. చేస్తున్నాం.. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో కళానిలయం,, క్రీడా మైదానం,, ఆడిటోరియం,, తదితర ప్రజా ప్రయోజనాల కొరకు మొత్తం స్థలాలను ఉపయోగించాలని డిమాండ్ చేస్తున్నాం... ఈ పాత్రికేయ మిత్రు ల సమావేశంలో సిపిఎంఎల్ ప్రజాపంతా డివిజన్ నాయకులు ఎస్ సురేష్.. రైతు కూలీ సంఘం నాయకులు బి బాబన్న. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ కమిటీ ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలు



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
ఆర్మూర్ పట్టణంలో సిద్దుల గుట్ట గుండం నందు %ంంЛ% (పట్కరి) క్షత్రియ కమిటీ ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలు... కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినిత పవన్ ఎస్ఎస్కే సమాజ అధ్యక్షులు సెక్రెటరీ యువజన అధ్యక్షులు సెక్రెటరీ యువజన కమిటీ మెంబర్స్ హాజరు కావడం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలో గల సిద్ధిలగుట్ట గుండం నందు క్షత్రియుల ఆధ్వర్యంలో దత్త జయంతి వేడుకలను జరుపుకోవడం మా యొక్క క్షత్రియుల ఆచారం .అయితే దత్త జయంతి వేడుకల సందర్భంలో అనకమైన ప్రజలు భక్తులు అలాగే క్షత్రియులు పాల్గొని ఈ యొక్క జయంతి వేడుకలను జయప్రదం చేశారు. ఆ దేవుడు మమ్మల్ని అందర్నీ చల్లగా చూడాలని ఆకాక్షిస్తున్నాను.

## అయ్యప్ప స్వాములకు నిత్యభిక్ష





**బోధన్, డిసెంబర్08 ప్రభాతవార్త :**
బోధన్ పట్టణం రాకాసిపేట్ లోని భీముని గుట్ట పై ఉన్న అయ్యప్ప ఆలయంలోని స్వాములకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య భిక్ష అన్న ప్రసాదం కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా గురువారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ సతీమణి ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య భిక్ష ప్రసాదం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్.దేశాయ్, లింగారెడ్డి, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ నాయుడు అశోక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 08 :**
మండలంలోని తొర్తి నిజాం కాలేజ్ ఎక్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాయుడు అశోక్, తల్లి నాయుడు సాయమ్మ ఇటీవల మరణించడం వలన గురువారం ములుగు ఎమ్మెల్లే సీతక్క (అనసూయ) తొర్తి కి వచ్చి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆమె వెంబడి తోర్తి సర్పంచ్ కుండ నవీన్, ఉప సర్పంచ్ తాహిర్, కుండ సాయన్న తదితరులు ఉన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన



**మద్నూర్ ప్రభాతవార్త డిసెంబర్ 08**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనూర్ గ్రామంలోని వాల్మీకి జయంతి సందర్భంగా జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ శిందే పాల్గొన్నారు. ఇందులో భాగంగా గురువారం రోజున అంగరంగ వైభవంగా వాల్మీకి విగ్రహన్ని ప్రతిష్టాపించారు. వివిధ గ్రామాల నుండి ఆడపడుచులు ప్రతిష్టాపనా కార్యక్రమనికి హాజరయ్యారు. ఉదయం నుండి అభిషేకం పూజ కార్యక్రమ లు నిర్వహిస్తూ అదేవిదంగా అన్నదాన కార్యక్రమం కూడ నిర్వహించారు... ఈ కార్యక్రమం లో నాగన్న గురిజి,మరోతి,గంగారాం, సాయిలు, గంగాధర్, గణపతి,సంతోష్, ముదిరాజ్ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనుల పూర్తికి నిరంతర కృషి

**కామారెడ్డి ప్రభాతవార్త,డిసెంబర్ 8,**
మన ఊరు మనబడి పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు మన బడి పాఠశాల అభివృద్ధి పనులపై హైదరాబాదు నుంచి విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ , సంచాలకులు దేవసేన తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మన ఊరు మనబడి ప్రణాళిక అభివృద్ధి పనుల ప్రగతిని వివరిస్తూ జిల్లాలో మొదటి విడతగా మండలానికి రెండు చొప్పున 44 పాఠశాలలు మోడల్ గా చేపట్టి పనులు చేస్తున్నట్లు తెలిపారు. శరవేగంగా పనులు జరుగుతున్న 6 పాఠశాలలలో రెండు పాఠశాలలో పూర్తి చేయడం జరిగిందని, మరో4 పాఠశాలలు 90 శాతం పనులు పూర్తయ్యాయనీ వివరించారు. నిర్దేశించిన పనులు నిర్ణీత వ్యవధిలోగా డిసెంబర్ చివరి వారంలోగా పూర్తి చేస్తామని అన్నారు.మన ఊరు మన బడి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి పాఠశాలను తప్పనిసరిగా పర్యవేక్షిస్తామన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ఆలోచన నుంచి వచ్చిన ప్రతిష్టాత్మకమైన మన ఊరు మనబడి కార్యక్రమం అన్నారు. నిధులకు కొరత లేదని ,పాఠశాలలలో నాణ్యత మైన పనులు చేపట్టి క్రీడా ప్రాంగణం తో పాటు పాఠశాలను అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత గ్రామపంచాయతీ బాధ్యత తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. పనులు పూర్తయిన వాటి బిల్లులు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జితేష్ వి పాటిల్, శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ , జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, కోఆర్డినేటర్ శ్రీపతి, గంగా కిషన్, మండల నోడల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**మద్నూర్ ప్రభాతవార్త**
మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని సొసైటీ లో నివసించే హైమాది బేగం ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి పూర్తి స్థాయిగా ఇల్లు కాలి పోవడం జరిగిందని తహసీల్ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాచప్ప పటేల్ తెలిపారు. ఇంట్లో మూడు కుటుంబాలు నివసించడం తో ఇంట్లోని వంట సామగ్రి , బట్టలు , డబ్బులు , బంగారం , ఇతర సామగ్రి మంటల వలన పూర్తి స్థాయిగా దగ్ధం కావడం జరిగింది . ఇల్లు కాలుతున్న దృశ్యాలను పక్కకు ఉన్న వారు చూసి అగ్నిమాపక సబ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో వారు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని కాలుతున్న ఇంటిని నీటి ద్వారా అర్పించడం జరిగింది . అప్పటీ వరకు ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలడం జరిగింది . హైమాది బేగం ఇంట్లో మంటలు చెలరేగడం వలన 3,20,500 (మూడు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ) రూపాయలు నష్టం వాటిల్లిందని సీనియర్ అసిస్టెంట్ రాచప్ప పటేల్ తెలిపారు . ఇందులో ఒక లక్ష రూపాయలు మహిళ గ్రూప్ కు సంబంధించిన డబ్బులు కూడా మంటాలలో కాలడం వలన బిరువాలు , సందుఖులు , ఇంటి సామగ్రి అగ్నికి ఆహుతి కావడం జరిగింది . హైమాది బేగం ఇంటి పరిస్థితి అంత అంత మాత్రంగా ఉండటం వలన ఇద్దరు కొడుకులు ఒకరు ఆటో , మరొకరు కూలి పని , మరొక కూతురు వ్యవసాయ పనులకు వెళ్లి రోజు వారీ కూలి ఆధారంగా వారు జీవనం కొనసాగించే వారని గ్రామస్తులు తెలపడం జరిగింది . అగ్ని కి ఆహుతి కావడం వలన ఇంటి లోని నాలుగు రూముల తో పాటు ఉన్నటువంటి సామగ్రి కాలి బుర్దా కావడంతో ఇంట్లోని మూడు కుటుంబ సభ్యుల యొక్క రోదనలు మిన్నంటాయి . అక్కడ వచ్చిన వారు హైమాది బేగం కు ధైర్యం ఇస్తూ వారికి భరోసా కల్పించడం జరిగింది . ఇంట్లో ఒక్క గిన్నె కూడా మిగలకుండా పూర్తి స్థాయిగా ఇల్లు క్షణాలలో మంటలకు బుర్ది కావడం విశేషం



. వీరి ఇంట్లోనే మరొక కుటుంబం వందన మారోతి ఒక రూమ్ అద్దె కు తీస్కొని ఉంటున్నారు . ఈ మంటలు అధికంగా వ్యాపించడం తో పక్కకు ఉన్నటువంటి రూమ్ లోని సామగ్రి కూడా కాలి పోవడంతో 1,20,000(ఒక లక్ష ఇరవై ) వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిల్లిందని సీనియర్ అసిస్టెంట్ రాచప్ప పటేల్ తెలిపారు . ఇంటి యొక్క పంచనామా నిర్వహించి జిల్లా అధికారుల దృష్టికి తీస్కొవెళ్లి పేద కుటుంబం కు ఆర్థిక సహకారం అందే విధంగా తహసీల్ కార్యాలయం ద్వారా పూర్తి స్థాయి సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు . రాజకీయ నాయకులు , గ్రామ పెద్దలు మానవ దృక్పథంతో హమైది భీ కు ఆర్థికంగా సహకారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు చర్చించుకోవడం జరుగుతుంది. దాతలు ముందుకు వచ్చి ఇంట్లోని ఒక గిన్నె కూడా మిగలని పరిస్థితి ఉన్న కుటుంబం కు అందరీ సహకారం తో పేద కుటుంబం కు ఆదుకోవాలని కోరడం జరుగుతుంది . జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రభుత్వ సహకారం తో అగ్ని ఆహుతి కి పూర్తి స్థాయిగా నష్టపోయిన కుటుంబం కు ఆర్థిక సహకారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సంకుల స్థాయి ఖేల్ కుద్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే

**పిట్లం ప్రభాతవార్త**
పిట్లం మండల శ్రీ సరస్వతి షిషు మందీర్ పాఠశాలలో సంకుల స్థాయి ఖేల్ కుద్ సమావేశానికి హాజరైన నియోజక వర్గ ఎమ్మెల్లె. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం లోని శ్రీ సరస్వతి షిషు మందీర్ స్కూల్ లో ఏర్పాటుచేసిన. సంకుల స్థాయి ఖేల్ కుద్ సమావేశానికి. నియోజక వర్గ ఎమ్మెల్లె హన్మంత్ షిండే హాజరై విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అదజెసారు. అనంతరం ఎమ్మెల్లె మాట్లాడుతూ సరస్వతి మాత ప్రర్తన గీతాన్ని ఒక పాఠముగా కాకుండా. దాని యొక్క అర్తన్ని వివరిస్తూ విద్యార్థులకు నెర్పలని అన్నారు.పాఠశాల అభివృద్ధి కి ఎమ్మెల్యే హనుమంత్ షిండే తనవంతు పది లక్షల అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమనికి పాఠశాల మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మి బాబు సింగ్,ఎంపిపి కవిత విజయ్,పిట్లం స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి,



పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం స్మగ్లింగ్ లారీ పట్టివేత

### పీడీఎస్ బియ్యం, లారీ స్వాధీనం
### అదుపులో డ్రైవర్, పరారీలో మరొకరు
### వర్నిలో టాస్క్ ఫోర్స్ ఆకస్మిక దాడి
### సీపీ ఆదేశాలతో రంగంలోకి
### "వార్త" కథనాలకు స్పందన

**(నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త)**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కే.ఆర్. నాగరాజు అదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టుకున్నారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ సీఐ వెంకటేశం అధ్వర్యంలో ఈ దాడులు చేశారు. నల్ల బజారుకు తరలిస్తున్న 350 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, లారీని స్వాధీనం చేసుకున్నారు. బియ్యం విలువ దాదాపు రూ.10లక్షలు ఉంటుందని సీపీ నాగరాజు తెలిపారు. మహరాష్ట్ర లోని లాతూర్‌కు చెందిన లారీ డ్రైవర్ చంద్రకాంత్ దోండ్ పట్టుబడ్డాడని ఆయన పేర్కొన్నారు. నల్ల బజారులో పీడీయస్ బియ్యం సేకరిస్తూ, అక్రమంగా



రవాణా చేస్తున్న వర్ని వ్యాపారి హబీబ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని వివరించారు. పట్టుబడిన లారీతోపాటు, పీడీయస్ బియ్యాన్ని వర్ని పోలిస్ స్టేషన్‌లో ఉంచినట్టు చెప్పారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**"వార్త" కథనాలకు స్పందన**
ఇదిలా ఉండగా పీడీఎస్ బియ్యం, లేవి భాగోతలు, బినామీ రైస్ మిల్లర్ల అక్రమాలు, ఆగడాలపై "వార్త" పలు కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. "వార్త " కథనాలకు స్పందనగా పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అక్రమార్కుల భరతం పట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆకస్మిక దాడులు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై "గంగుల గరం గరం" పేరిట "వార్త" గురువారం కథనం ప్రచూరించిన విషయం తెలిసినదే.


## దోమల మందు పిచికారి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**
గురువారం రోజు ఆర్మూర్ పట్టణ పరిధిలో ఉన్నటువంటి రెండో వార్డులో దోమల బెడద ఎక్కువగా వుందని ఫాగింగ్ మిషన్ పంపాలని గౌరవ మున్సిపల్ కౌన్సి లర్ శ్రీమతి సంగీతా ఖాందేష్ గారికి కాలోని వాసులు తెలుపగా ఈరోజు 2 వ వార్డు లో కౌన్సిలర్, ప్రముఖ మహిళా న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీమతి సంగీత ఖాందేశ్ గారి ఆధ్వర్యంలో ఖాందేశ్ సత్యం పర్యవేక్షణలో వార్డులో మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు కాలోని లలో పొగ చేయడం జరిగింది.

## వివాహ శుభకార్యానికి హాజరైన ప్రముఖ వ్యాపారావేత్త

**బిచ్కుంద, ప్రభాతవార్త**
బిచ్కుంద మండల కేంద్రం లో ప్రభుత్వ వైద్యుడు ఉమాకాంత్ వివాహం గురువారం బిచ్కుంద మండల కేంద్రం లోని బండాయప్ప ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి బిచ్కుంద రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కొలావర్ కుమార్ సెట్ హాజరైనారు మరియు అయన తో పాటు ప్రముఖ వ్యాపారవేత నాలం శ్రీనివాస్, సాయిని అశోక్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డిఎల్పిఓ



**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**
జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డి ఎల్ పి ఓ శ్రీనివాస్, అనంతరం ప్రకృతి వనం, స్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, నర్సరీ, లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దివ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గంగా నర్సయ్య, కారోబార్, గంగా మోహన్, ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**బిచ్కుంద, ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బిచ్కుంద మాజీ సర్పంచ్ అశోక్ షెట్కర్ కుమారుని వివాహ వేడుకలు మహారాష్ట్రలోని నాందేడ్ లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి జుక్కల్ శాసనసభ్యులు హన్మంత్ షిండే హాజరై వదు వరులను ఆశీర్వదించారు. ఆయన తో పాటు బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్, నాల్చార్ రాజు శ్రీహరి, బిచ్కుంద తెరాస పార్టీ అధ్యక్షుడు వెంకట్రావు పటేల్, కల్లాలి సంజు పటేల్, మల్లికార్జున్ పటేల్, కుశల్ సార్ వధూవరులను ఆశీర్వదించారు.

## గౌడ సంఘానికి కేటాయించిన స్థలానికి భూపట్టా ఇప్పించండి



**మద్నూర్ ప్రభాతవార్త**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని మేనూర్ గ్రామ శివారు పరిధిలో గుట్ట ప్రాంతంలో గౌడ సంఘానికి కేటాయించిన స్థలానికి రెవెన్యూ పట్టా ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్ ఇతర నాయకులు కలిసి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. గౌడ సంఘం నాయకులు అందజేసిన వినతి పత్రానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే సానుకూలంగా స్పందించారు. గౌడ సంఘానికి కేటాయించిన ప్రభుత్వ స్థలానికి భూపట్ట ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం అందజేత కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాసుల మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**బోధన్, డిసెంబర్08 ప్రభాతవార్త :**
బోధన్ పట్టణం 18వ వార్డు శ్రీనివాస్ నగర్ లోని రాసుల మైసమ్మ ఆలయ 4వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా గురువారం ఆలయంలోని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.